
విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
12-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 162

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్ విభజన

## జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

- సైబరాబాద్, మల్కాజ్‌గిరి పేర్లతో రెండు కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు
- మూడు సంస్థలకు వేర్వేరుగా కమిషనర్ల నియామకం
- పాలన వికేంద్రీకరణ, పౌర సేవలు మెరుగుపరచడమే లక్ష్యం
- మొత్తం 300 వార్డులు, 60 సర్కిళ్లతో నగర పాలన పునర్వ్యవస్థీకరణ

హైదరాబాద్ మహానగర పాలనలో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. పాలనా సౌలభ్యం, అధికార వికేంద్రీకరణ లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను మూడు కార్పొరేషన్లుగా విభజించింది. ఈ మేరకు బుధవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పునర్వ్యవస్థీకరించిన జీహెచ్ఎంసీతో పాటు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (వీవీజ) పేరుతో రెండు కొత్త సంస్థలను ఏర్పాటు చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. నగర జనాభా, విస్తీర్ణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ

2లో

మునిసిపాలిటీల్లో గెలుపు అవకాశాలపై ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు

| సంస్థ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | ఎంఐఎం |
|---|---|---|---|---|
| పీపుల్స్ పల్స్ | 68-76 | 29-36 | 3-51 | 8-14 |
| పల్స్ టుడే | 84-85 | 23-27 | 4-51 | - |

# మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిపత్యం

## పట్టణంపై హస్తానిదే పట్టు

### 80 దాకా పురపాలికలు అధికార పార్టీకే

మునిసిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యం సాధించబోతోంది. పంచాయతీ ఎన్నికలను మించిన విజయాన్ని పట్టణ ఎన్నికల్లో దక్కించుకోబోతోంది. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం 116 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించగా.. సుమారు 80 పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉందని వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్స్ అంచనాల్లో తేలింది. ప్రత్యేకించిదక్షిణ తెలంగాణ జిల్లాల్లో కాంగ్రెస్ జోరు అధికంగా ఉంది. ఇక్కడ ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ తీవ్రంగా సాగింది.

- దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్-బీఆర్ఎస్ పోటాపోటీ
- ఉత్తరాన కాంగ్రెస్-బీజేపీ మధ్య పోరు
- నాలుగు కార్పొరేషన్లలో బీఆర్ఎస్‌కు మూడోస్థానమే
- రామగుండంలో కవిత మద్దతుదారులకు సీట్లు
- మునిసిపల్ ఎన్నికలపై ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు

( ప్రభాత సూర్య, తెలంగాణ బ్యూరో )

ఎన్నికల ఫలితాలు కూడా అలాగే రానున్నాయని సర్వేలు అంచనా వేశాయి. ఉత్తర తెలంగాణలో మాత్రం కాంగ్రెస్‌కు బీజేపీ గట్టి పోటీ ఇచ్చినట్లు సర్వేలు తెలిపాయి. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డిలలో కాంగ్రెస్, బీజేపీల మధ్య పోటీ నువ్వా-నేనా అన్నట్లుగా ఉందని వెల్లడించాయి. కాగా, భైంసాలో ఎంఐఎం గెలుస్తుందని పల్స్ టుడే సంస్థ అంచనా వేసింది. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని వెల్లడించింది. కరీంనగర్‌లో 66 డివిజన్లు ఉండగా, 29 చోట్ల బీజేపీ గెలిచే అవకాశం ఉందని తెలిపింది.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరిన కిషన్ రెడ్డి



- గత 12 ఏళ్లలో మున్సిపాలిటీల అభివృద్ధి కుంటుపడిందని విమర్శ
- ప్రజాధనాన్ని దోచుకోవడం, మజ్లిస్ ఓట్లపైనే వారి దృష్టి అని వ్యాఖ్య
- వీధి లైట్లకు కూడా నోచుకోని దుస్థితిలో పట్టణాలున్నాయని ఆవేదన
- ప్రధాని మోదీ నాయకత్వానికి మద్దతుగా బీజేపీని ఆశీర్వదించాలని పిలుపు

నేడు తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ఓటరు మహాశయులకు నమస్కారం అంటూ ఎక్స్ వేదికగా ఓటర్లను ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు.

2లో

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

## చెదురుమొదురు ఘటనలు మినహా ప్రశాంతం

- ఓటేసిన పలువురు ప్రముఖులు.. కొడంగ్‌లో ఓటేసిన సిఎం రేవంత్
- మధిరల ఓటేసిన భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** చెదురుమొదురు ఘటనలు మినహా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్లు లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

2లో



# ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ


- 500 మంది నుంచి 270 కోట్లు వసూళ్లు
- ఎనిమిదేళ్లయినా అతీగతీ లేని ప్రాజెక్టు
- ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు

# అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

## వాణిజ్య ఒప్పందంతో అమెరికాకే లాభం

- ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో అనిల్ అంబానీ, హర్దీప్ పురిల ప్రస్తావ
- బడ్జెట్ చర్చలో రాహుల్ విమర్శలు
- రాహుల్ వ్యాఖ్యలపై గందరగోళం

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష




# మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు

## భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్

హైదరాబాద్,ఫిబ్రవరి11: మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం

# నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు అనుమతి



- నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు అనుమతి
- గాజువాక పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ
- అసెంబ్లీలో సబ్జెక్టుపై అవగాహనతో రావాలి
- ఆవు కథలు చెప్పి తప్పించుకోరాదు.. ప్రతిరోజూ అటెండెన్స్ ఉండాల్సిందే
- ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచన

2లో

# మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ సర్వీసులు
- శ్రీశైలం, వేములవాడ, ఏడుపాయల తదితర క్షేత్రాలకు



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది.

# మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్ విభజన

చేసేందుకు, జవాబుదారీతనాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 3(1) ప్రకారం ఈ విభజన ప్రక్రియను పూర్తి చేశారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు.

**కొత్త కమిషనర్లు, జోన్ల కేటాయింపు**

ప్రభుత్వం మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న ఆర్.వి. కర్ణన్‌ను అదే పదవిలో కొనసాగించింది. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్లుగా పనిచేస్తున్న జి. సృజనను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, టి. వినయ్ కృష్ణారెడ్డిని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించింది. ఈ మూడు కార్పొరేషన్ల మధ్య సమన్వయం కోసం జయేష్ రంజన్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ మరో ఉత్తర్వు జారీ చేసింది.



కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ల పరిధిని జోన్ల వారీగా స్పష్టంగా నిర్వచించారు. జీహెచ్ఎంసీ: శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు. సైబరాబాద్ కార్పొరేషన్: శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు.

**మల్కాజ్‌గిరి కార్పొరేషన్:** మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్.బి. నగర్ జోన్లు. భజన నేపథ్యం గత ఏడాది డిసెంబర్‌లో 27 చుట్టుపక్కల పట్టణ స్థానిక సంస్థలను (ఖూదీ) జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో దాని పరిధి సుమారు 2,000 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ఈ నేపథ్యంలో వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు, సర్కిళ్ల సంఖ్యను 30 నుంచి 60కి పెంచుతూ డిలిమిటేషన్ ప్రక్రియ చేపట్టారు. పెరిగిన పరిధికి అనుగుణంగా పాలనను సులభతరం చేసేందుకే తాజాగా ఈ మూడు కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొత్తం 60 సర్కిళ్లలో జీహెచ్ఎంసీకి 30, సైబరాబాద్‌కు 16, మల్కాజ్‌గిరికి 14 సర్కిళ్లను కేటాయించారు. ఈ విభజనతో మూడు కార్పొరేషన్లు ప్రత్యేక చట్టబద్ధ సంస్థలుగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కాగా, సైబరాబాద్ నూతన కమిషనర్‌గా జి. సృజన ఇప్పటికే బాధ్యతలు స్వీకరించారు. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కావడంతో పాటు, స్థానిక సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరిన కిషన్ రెడ్డి

**ప్రభాత సూర్య:**

గత 12 ఏళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం పట్టణాలు కనీసం వీధి లైట్లకు కూడా నోచుకోని దుస్థితికి చేరుకున్నాయని, ప్రజలు నిత్యం ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రజాధనాన్ని కొల్లగొట్టడం, మజ్లిస్–మైనార్టీ ఓట్లపై దృష్టి పెట్టడం తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఏమాత్రం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి అండగా నిలవాలని, మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు.

## మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిపత్యం

**(మొదటి పేజీ తరువాయి)**

కాంగ్రెస్ 20కి అటు, ఇటుగా మాత్రమే డివిజన్లను దక్కించుకుంటుందని పేర్కొంది. అయితే ఇక్కడ ఎంఐఎంకు 10 స్థానాల దాకా రావచ్చని అంచనా వేసింది. వీరికి తోడు స్వతంత్రులు, ఎక్స్ అఫీషియో ఓట్లు మేయర్ ఎన్నికలో కీలకపాత్ర పోషించనున్నాయి.

**నల్లగొండలో ఏకపక్షమే**

నల్లగొండ మునిసిపల్ కార్పొరేషన్లో అధికార కాంగ్రెస్ ఏకపక్షంగా విజయం సాధిస్తుందని పల్స్ టుడే అంచనా వేసింది. మంచిర్యాల, మహబూబ్‌నగర్, కొత్తగూడెం కార్పొరేషన్లను కూడా అధికార పార్టీనే కైవసం చేసుకుంటుందని పేర్కొంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్, కరీంనగర్, రామగుండం, కొత్తగూడెం కార్పొరేషన్లలో మూడో స్థానానికే పరిమితం కానున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా, రామగుండం



కార్పొరేషనలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మద్దతు తెలిపిన అభ్యర్థులు 10–12 డివిజన్లలో గెలుస్తారని పల్స్ టుడే వెల్లడించింది. ఇక్కడ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుతో జాగృతి మద్దతుదారులు పోటీ చేశారు. కాగా, ఆపరేషన చాణక్య సంస్థ తన ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీ మొత్తం డివిజన్లలో 48 శాతం గెలుచుకుంటుందని పేర్కొంది. బీఆర్ఎస్ 26 శాతం, బీజేపీ 13 శాతం, ఎంఐఎం 6 శాతం డివిజన్లలో గెలిచే అవకాశం ఉందని అంచనా వేసింది. 7 కార్పొరేషన్లలో ఆరింటిని కాంగ్రెస్ చేజిక్కించుకుంటుందని వెల్లడించింది.

**అధికార పార్టీ హవాకు కారణాలివే..**

మునిసిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌దిపైచేయి కావడానికి అనేక కారణాలున్నాయని ఎగ్జిట్‌పోల్స్ సంస్థలు తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడేళ్ల సమయం ఉండటంతో, ఈ ఎన్నికల్లో విపక్ష పార్టీలు గెలిచినా అభివృద్ధి చేయలేవని, అధికార పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని పట్టణ ఓటర్లు నమ్మినట్లు పేర్కొన్నాయి. దీనికితోడు ఎంఐఎం పోటీ చేయని చోట్ల మైనార్టీలంతా కాంగ్రెస్‌కు అండగా నిలిచినట్లు సమాచారం.

## మహాశివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు




శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి పండుగ ఉండటంతో.. ఈనెల 14 నుంచి 16 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. అదేవిధంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీటితోపాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 14 నుంచి 16వ తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 15వ తేదీ నుంచి 17 తేదీ వరకు (మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది. శివరాత్రి ఆపరేషన్స్‌పై ఉన్నతాధికారులతో సంస్థ వీసీ, ఎండీ శ్రీ వై నాగిరెడ్డి ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగకు శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. గత శివరాత్రి కంటే ఈసారి 208 బస్సులను అదనంగా సంస్థ నడుపుతోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసింది. మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో (పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో) రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం.. మహిళలకు యథావిధిగా ఉచిత రవాణా సదుపాయం అమల్లో ఉంటుంది. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను లిలిలి.బిణబసబిఇశిబీబ.తిని వెబ్‌సైట్లో బుక్ చేసుకోవచ్చని, మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040–69440000, 040–23450033లలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు అనుమతి

**(మొదటి పేజీ తరువాయి)**

అమరావతి,ఫిబ్రవరి11(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై.. 24 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలిపింది. నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు పొడిగించేందుకు క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నం.29/8లోని 3.84 ఎకరాల భూమిని కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం' కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా



గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లాలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం కేటాయించనున్నారు. ఎకరాకు ఏటా రూ.31,000 లీజ్ చెల్లించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇకపోతే అసెంబ్లీకి సంబంధించిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పాలనలో క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై సీఎం స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రుల పనితీరు, ప్రవర్తనపై ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మంత్రులందరూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తప్పనిసరిగా అసెంబ్లీలో ఉండాలని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత తమ పేషీల్లో ఉండి ఎమ్మెల్యేల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అసెంబ్లీలో 'ఆవు కథలు' చెప్పవద్దని, సమాధానాలు క్లుప్తంగా, అర్థమయ్యేలా ఉండాలని మంత్రులకు చెప్పారు. మాట్లాడే ప్రతి మాట బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు.

## మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు

**(మొదటి పేజీ తరువాయి)**

అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఓఖీఆఅఒ) బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో అధికారులు భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు . హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు పక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు.

## ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఊదరగొట్టే ప్రకటనలు ఇస్తారు. అతి తక్కువ ధరకే ప్లాట్స్ ఇస్తామంటూ ఊరిస్తారు. తీరా చూస్తే.. డబ్బులు కట్టించుకుని ఏళ్లకు ఏళ్లు.. వారి చుట్టూ తిప్పించుకుంటారు. డబ్బులు చేతిలో పడ్డాక.. ఉసూరమనిపిస్తారు. అంతా రియల్ మాయాజాలం. ఆ రియల్ మాయకు అమాయకులైన జనం మోసపోతున్నారు. హైదరాబాద్‌లో ఇలాంటి రియల్ మోసాలు చాలా జరుగుతున్నాయి. తాజాగా అలాంటి చీటింగ్ గ్యాంగ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లిలో వైట్ వాటర్ పేరుతో ప్లాట్స్ అమ్ముతున్నామని ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో మోసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 500 మంది నుంచి 270 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. పదేళ్ల నుంచి ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వైట్ వాటర్ కన్స్ట్రక్షన్ యజమాని అజయ్‌తో పాటు పలువురుపై కేసుల నమోదు చేసి సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు మూసాపేట పవర్ నగర్ కాలనీకి చెందిన భోగాడి సుజాత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేశారు పోలీసులు. ఐతే ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. వైట్ వాటర్స్ యాజమాన్యానికి ఎ÷–లాట్ కొనుగోలు కోసం ఫిర్యాదుదారు సుజాత సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించారు. కానీ ఆమె తీసుకున్న ఎ÷–లాట్‌ను బ్యాంకులో తనఖా పెట్టినట్లు ఆమెకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మరోవైపు వైట్ వాటర్స్ యాజమాన్యం.. ఎ÷–లాట్ల కొనుగోలుదారులకు ఎ÷–లాట్లను స్వాధీనం చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికే డబ్బు చెల్లించి పదేళ్లు గడిచిపోయిందని బాధితులు చెబుతున్నారు. పైగా ధరలు పెంచడం, ఒకే ప్లాట్‌ను పలుమార్లు అమ్మారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వైట్ వాటర్స్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిజానికి ఈ వైట్ వాటర్స్ ప్రాజెక్టు వెంచర్‌ను 2018లో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు కేవలం టవర్స్‌లో నిర్మాణం కొంతమేర పూర్తయింది.

## అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**

నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు. తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించలేదన్నారు. ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటించిందని రాహుల్ గాంధీ అన్నారు. మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త అనీల్ అంబానీ పేరు వచ్చినా.. ఎందుకు జైలులో పెట్టలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వ్యాపారవేత్త అనీల్ అంబానీ ఎందుకు జైలులో లేడని నేను అడగాలనుకుంటున్నాను? దీనికి కారణం ఆయన పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది. అతన్ని (అనీల్ అంబానీ) ఎప్‌స్టీన్‌కు పరిచయం చేసిన హర్‌దీప్ పూరిని కూడా నేను ఒకటి అడగాలనుకుంటున్నాను. అతన్ని ఎవరు పరిచయం చేశారో నాకు తెలుసు. హర్దీప్ పూరికి అతన్ని ఎవరు పరిచేశారో తెలుసు' అని అన్నారు. పరోక్షంగా రాహుల్ మోడీనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్






## పచ్చదనం మధ్య ఓట్ల పండుగ అభినందనీయం

## యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**చౌటుప్పల్. ఫిబ్రవరి 11. ప్రభాత సూర్య :** రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలు– 2026 ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు పురపాలక పరిధిలోని లింగోజిగూడెంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి అక్కడ ఎన్నికల ప్రక్రియను,ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అక్కడ హరిత వాతావరణం లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేసిన చర్యలను చూసి అభినందించారు. ఓటర్లలో చైతన్యం పెంచేందుకు ఏర్పాటు చేసిన సెల్ఫీ సెంటర్ వద్ద కలెక్టర్ హనుమంతరావు ఓటర్లలో చైతన్యం నింపుతూ వారితో కలిసి సెల్ఫీ దిగారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ మాత్రమే కాకుండా పర్యావరణానికి మేలు చేసే విధంగా నిర్వహించాలనే లక్ష్యంతో పర్యావరణ రహిత కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వస్త్రాలతో చేసిన బ్యానర్లు, జూట్ సంచుల వినియోగం , తాగునీటి కోసం మట్టి కుండాల ఏర్పాట్లు, పచ్చని మొక్కలు ఏర్పాటు వంటి చర్యలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వారికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఓటర్లకు గ్రీన్ మెసేజ్ అందేలా ప్రత్యేకంగా అలంకరించడం ఆకట్టుకుందని పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక సదుపాయాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన దివ్యాంగులను ఆయన అభినందించి శాలువాలతో సన్మానించారు. భవిష్యత్తులో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి హరిత చర్యలు అమలు చేయాలనే దిశగా చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ప్రాంగణంలో మొక్కలు నాటడం, ఓటర్లకు పర్యావరణ పరిరక్షణపై కల్పించే విధంగా పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రదర్శించడం ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి,ఎమ్మార్వో వీరబాయి,మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి,మండల విద్యాధికారి గురువారావు, అధికారులు,పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఏసీపీ

**చౌటుప్పల్.ఫిబ్రవరి 11. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పురపాలక కేంద్రంలో కేటాయించిన పోలింగ్ కేంద్రాలను చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి తనిఖీ చేశారు. ఉదయం 7:00 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావడంతో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ జరుగుతున్న కేంద్రాలను పరిశీలించి పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను సురక్షితంగా కౌంటింగ్ కేంద్రాలకు చేర్చేంతవరకు సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థాన ఉత్సవాల గోడ పత్రిక కరపత్రాలు విడుదల



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 11(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం రాచకొండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం రాచకొండ మహాశివరాత్రి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం దేవస్థానం కార్యనిర్వణాధికారి చిట్టేడి వెంకట్ రెడ్డి ఉత్సవాల గోడ పత్రిక, కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. మహాశివరాత్రి జాతర 15వ తేదీ ఆదివారం నుండి 17వ తారీకు సోమవారం అమావాస్య వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడును కావున భక్తులు స్వామివారిని దర్శించుకొని కృపకు పాత్రులు కాగలరు అని కార్యవర్ధికారి కోరడం జరిగింది .మహా శివరాత్రి జాతర సందర్భంగా మౌలిక వసతులు కోసం ఆలయ పరిసరాల్లో పార్కింగ్, భక్తుల వసతి కోసం పారిశుధ్యం పనులు కార్యనిర్వహణాధికారి, సర్పంచ్ జగన్ పర్యవేక్షణలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు శరత్చంద్ర శర్మ సిబ్బంది సిహెచ్ . రాజు భక్తులు మారయ్య, నరసింహ,యాదగిరి,రాజు గౌడ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం

**తుర్కపల్లి ఫిబ్రవరి 11 ప్రభాత సూర్య::** తుర్కపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారి అమ్మవారి కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోగికార్ శ్రీను కుటుంబ సభ్యులతో,తుర్కపల్లి 8వ వార్డు సభ్యులు తరణి సుమని శ్రీహరి వారి కుటుంబ సభ్యులు మరియు గుడి పంతులు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో భ్రమరాంబ శ్రీమల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.

## తలారి అశోక్, శ్రీరాములకు మాతృ వియోగం

### పరామర్శించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**గండిపేట్, : ప్రభాత సూర్య:** రాజేంద్రనగర్ నియోజకవర్గం గగన్ పహాడ్ లో తలారి అశోక్, శ్రీరాములకు మాతృ వియోగం కావడం బాధకరమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం వారి నివాసానికి చేరుకొని ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, పోయిల జీవన్ దాస్, ధర్మారెడ్డి, ఎడ్లకాడి సూర్యం, గుమ్మడి కుమార్, కొంపల్లి జగదీష్ నేత, ఎరోళ్ళ యాదయ్య, ప్రవీణ్ కుమార్, తిరుపతి రెడ్డి, చిత్తారి తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ ఉయ్యాల మల్లయ్య 31వ వర్ధంతి



**సంస్థాన్ నారాయణపూరశీ, ఫిబ్రవరి 11( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండలం గుడిమల్కాపూర్ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్, ప్రజాహిత నాయకుడు ఉయ్యాల మల్లయ్య 31వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. గ్రామ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఉయ్యాల మల్లయ్య గారు ఎల్లప్పుడూ సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా గుర్తుండిపోతారని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయని నాయకులు తెలిపారు. గ్రామ అభివృద్ధి పట్ల ఆయన చూపిన నిబద్ధత, సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల మల్లయ్య భార్య మాజీ సర్పంచ్ ఉయ్యాల వసంత, సిపిఐ గ్రామ కార్యదర్శి మన్నె భీమారెడ్డి,2 వ వార్డు సభ్యులు వీరమళ్ళ కార్తిక్ గౌడ్,5వ వార్డ్ మెంబర్ పద్మ టంగుటూరు , కోతులపురం మాజీ ఉప సర్పంచ్ , సిద్ధగోని రమేష్ ,వీరమల్ల బాబు , టంగుటూరు బాబు , సిద్ధగోని శ్రీను , పల్చం యాదయ్య , అనిమల్ల శ్రీధర్, అనిమల్ల రాములమ్మ,నక్కల రాధిక, జయమ్మ,పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు



**మర్రిగూడ ఫిబ్రవరి 11 ప్రభాత సూర్య :** మర్రిగూడ గ్రామంలోని జరగబోయే శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ 58 వీధిలైట్లను మంజూరు చేయించారు, బుధవారం మర్రిగూడ సర్పంచ్ విరమణ శిరీష, లోకేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వీధిలైట్ల ను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రధాన రహదారులు వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు వీధిలైట్లు ఏర్పాటు చేసినందుకుగాను గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్, వార్డు సభ్యులు జమీర్, హనుమంతు, పగడాల లింగయ్య, రవి, అంజమ్మ, శీను నాయక్, రమేష్ , తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ కార్పొరేషన్, ఆరు మున్సిపాలిటీలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ కలెక్టర్ బి. చంద్రశేఖర్






**మిర్యాలగూడ ఫిబ్రవరి 11:-( ప్రభాత సూర్య) :** నల్లగొండ జిల్లాలోని నల్లగొండ మునిసిపల్ కార్పొరేషన్, 6 మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల సందర్భంగా మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో అంతటా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహంగా పాల్గొన్నార్సన్నారు. పటిష్ఠ బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించ్చామ్మన్నారు. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా హెల్ప్ డెస్క్, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అనంతరం గాంధీపార్కు ప్రాధమికోన్నత పాఠశాలలోని కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, వైద్య శిబిరం నిర్వాహకులతో మాట్లాడి సహాయం అందించాలని కోరారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, కమీషనర్ జి.శ్రీనివాస్, ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, వంశీధర్ లు ఉన్నారు.



# భూగర్భ జలాల కాలుష్యం

## పట్టించుకోవడంలో వైఫల్యం చెందిన అధికారులు



**గండిపేట్, : ప్రభాత సూర్య:** భూగర్భ జలాలు కలుషితమైనా నేటికీ అధికారులకు మాత్రం పట్టడం లేదని స్థానికప్రజలు వాపోతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. భూగర్భ జలాలు కలుషితమై నరకయాతన అనుభవిస్తున్నామని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని బుద్వేల్ బృందావన్ కాలనీలో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు స్థానికులు మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న మురుగు నీరు కాలనీలోని భూగర్భంలోకి చేరడంతో బోర్లు విషతుల్యమవుతున్నాయని అన్నారు. దీని కారణంగా ప్రజలు అనేక అవస్థలు పడుతున్నట్లు వివరించారు. దుర్వాసనతో కూడిన నురుగు నీరు వస్తుండటంతో ఆరేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలుపుతున్నారు. అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పరిష్కారం మాత్రం దొరకడం లేదని వారు వాపోతున్నారు. అధికారులు రెయిన్ వాటర్ వెళ్లే లైన్ లో సివరేజ్ వాటర్ లైన్లు కలిపి బస్తీవాసులకు నరకం చూపిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. దీనివల్ల డెంగ్యూ, మలేరియా, చర్మ వ్యాధులకు గురవుతున్నారని తెలుపుతున్నారు. నీటి ట్యాంకర్ బుక్ చేస్తే 5 వందలకు ఇవ్వాల్సిన ట్యాంకరు వంద రూపాయలు లంచం ఇస్తేనే వస్తున్నారని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. స్థానిక మున్సిపల్ అధికారులు జలమండలి అధికారులు సమస్యపై పరిష్కారం చూపెట్టడంలో పూర్తిగా విఫలమైతున్నారు. తాము పన్నులు కడుతున్నా సరైన వసతులు కల్పించడం లేదన్నారు. ఇప్పటికైనా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ జలమండలి అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలు మితిమీరిపోయాయి

### మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్



**గండిపేట :** ప్రభాత సూర్య మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికుల సేవల కృషి ఎంతో గోప్పదని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పోరాట పటిమను ప్రశంసిస్తూ వారి సందేశాన్ని నిర్వహించారు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చిందన్నారు. పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్యకాండకు దిగారన్నారు. కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. అక్రమంగా లూటీ చేసిన వేలకోట్ల ప్రజాధనంతో, ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూసూత ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పోలీసు శాఖను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి ప్రజలు రానున్న రోజుల్లో సరైన గుణపాఠం చెబుతారన్నారు.

## మడుపతి వీరేశంపుష్పలత దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట ప్రభాత సూర్య :** 50 సంవత్సరాలు సుధీర్ఘ అద్భుతమైన ప్రయణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా దంపతులను నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించింది. అద్భుతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మడుపతి వీరేశంపుష్పలత దంపతులకి హృదయపూర్వక స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు.....





**సైబరాబాద్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో బందోబస్తును సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ఇతర అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. సీపీ ముందుగా కుత్బుల్లాపూర్ జోన్ లోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఎల్లంపేట మున్సిపాలిటీలోని రావెల్ కోల్ జెడ్పీహెచ్ స్కూల్, ఎల్లంపేట జెడ్పీహెచ్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో పర్యటించారు. అనంతరం జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధి లోని అలియాబాద్ మున్సిపాలిటీలో ఉన్న లాల్ గడి మలక్ పేట్ జెడ్పీహెచ్ స్కూల్, అలియాబాద్ ఎంపీపీఎస్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా శేరిలింగంపల్లి జోన్ లోని పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలలోని ఇంద్రేశం ఎంపీయుపీ స్కూల్, ఇస్నాపూర్ జెడ్పీహెచ్ స్కూల్, చిట్కూల్ ఎంపీపీ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. సైబరాబాద్ సీపీ వెంట డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., శేరిలింగంపల్లి డిసిపి సీ.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ ఇన్ ఛార్జ్ డిసిపి సాయి మనోహర్, ఎస్బీ డిసిపి సుధీంద్ర, క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి, డబ్ల్యు అండ్ ఎస్ డబ్ల్యూ డిసిపి సృజన కరణం, పీడీ సెల్ ఏడీసీపీ సత్యనారాయణ, కుత్బుల్లాపూర్ ఏడీసీపీ పురుషోత్తం, శేరిలింగంపల్లి ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగి రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.







# నల్గొండ కార్పొరేషన్, ఆరు మున్సిపాలిటీలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

మిర్యాలగూడ ఫిబ్రవరి 11:-( ప్రభాత సూర్య) నల్లగొండ జిల్లాలోని నల్లగొండ మునిసిపల్ కార్పొరేషన్, 6 మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల సందర్భంగా మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో అంతటా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహంగా పాల్గొన్నార్సన్నారు. పటిష్ఠ బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించ్చామ్మన్నారు. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా హెల్ప్ డెస్క్, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అనంతరం గాంధీపార్కు ప్రాథమికోన్నత పాఠశాలలోని కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, వైద్య శిబిరం నిర్వాహకులతో మాట్లాడి సహాయం అందించాలని కోరారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, కమీషనర్ జి.శ్రీనివాస్, ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, వంశీధర్ లు ఉన్నారు.



# పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం!

- విద్యుత్ ప్రైవేట్ చేసే చట్టాన్ని రద్దు చేయాలి
- 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి
- సమ్మెకు సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11:** కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం-2025, విబి జి-రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు,ఎన్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాలు, రైతు సంఘాలు చేస్తున్న సమ్మెకు మద్దత్తుగా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకు వస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల, రైతు సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంగారెడ్డి జిల్లా కార్మికవర్గంతో పాటు రైతులు, కూలిలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. సమ్మె కు సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దత్తు ఇస్తున్నదని అన్నారు. జిల్లా లోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు, ప్రజా సంఘాలు ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని, కార్మికుల్ని నిరాయుధులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్ళెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైందని అన్నారు. అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులు, కూలీలు, కార్మికుల సమస్యల పై ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్తంగా జరుగు సమ్మె ను జయప్రదం చేయాలని అన్నారు.



# 31వ వార్డు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## ఉదయం 11 గంటల వరకు 30.67 శాతం పోలింగ్ నమోదు





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11:** సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31వ వార్డు పరిధిలో విద్యానగర్‌లోని సెయింట్ ఆంథోనీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా, ఓటర్ కంపార్ట్మెంట్, బ్యాలెట్ బాక్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ కేంద్రం లోపల, బయట భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లను ఓటు వేయడానికి అనుమతించే ముందు ఎలాంటి గుర్తింపు పత్రాలు పరిశీలిస్తున్నారని పోలింగ్ సిబ్బందిని ప్రశ్నించగా, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలను పరిశీలించి అనుమతి స్తున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పదకొండు మున్సిపాలిటీలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు కొనసాగు తున్నాయని తెలిపారు. ఉదయం 11 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 30.67 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, అర్హులైన ఓటర్లు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. పోలింగ్ ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అడిషనల్ కలెక్టర్ పాండుకు సూచించారు.



# మిర్యాలగూడ,పురపాలిక ఎన్నికల్లో ఇరు పార్టీల మధ్య ఘర్షణ



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11:- (ప్రభాకర్ సూర్య)** మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఉదయం నుండి ప్రశాంతంగా కొనసాగుతు ఆఖరి నిమిషాల్లో ఘర్షణలు జరిగాయి. ఆరుగురికి గాయ్యాలయ్యాయి. 31, వార్డు బిఆర్ ఎస్ బలపర్చిన సిపిఎం అభ్యర్థి డి. మల్లేష్, కాంగ్రెస్ అభ్యర్థి జావీద్ అనుచరుల మధ్య తోపులాట జరిగింది. ఇందులో సిపిఎం కు చెందిన ముగ్గురు కార్యకర్తలకు గాయ్యాలయ్యాయి. వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తుండగా మళ్లీ వారిపై దాడి జరిగిందని బిఆర్ఎస్ శ్రేణులు తెలిపారు. ఏరియా ఆసుపత్రిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనయుడు సిద్ధార్థపైన కూడ దాడి చేసుకోవడంతో పోలీసులు అడ్డుకొని దాడి చేసుకునే వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇరు పార్టీల వారు ఒకరి మీద ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకు న్నారు. అదేవిధంగా 32వ వార్డులో బిఆర్ఎస్ నాయకులు మాజీద్, కాంగ్రెస్ నాయకులు ఎండి. మొయిజ్ లు పోలింగ్ కేంద్రంలో ఘర్షణ పడ్డారు. వారిని ఇరు పార్టీల నాయకులు సముదాయించారు. అదేవిధంగా 40వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి సంబంధించిన నేతలు, బిఆర్ఎస్ ఘర్షణ పడ్డారు. పోలీసులు సకాలంలో జోక్యం చేసుకుని ఘర్షణ నివారించారు.

## పోలింగ్ సిబ్బంది పై కుక్కల దాడి

### ముగ్గురికి గాయాలు

**కరీంనగర్:** కరీంనగర్లో ఎన్నికల సిబ్బంది పై పిచ్చి కుక్కల దాడి జరిగింది. ఎన్నికల పోలింగ్ కేంద్రం ప్రాంగణంలో ఉన్న ఎన్నికల సిబ్బందిపై రెండు కుక్కలు దాడి చేసాయి. ఈ క్రమంలో గాయపడ్డ ముగ్గురు అధికారులు గాయపడినవారికి అక్కడే ఉన్న వైద్య శిబిరంలో ప్రాథమిక చికిత్స చేయించి.. వ్యాక్సిన్ ఇప్పించారు.

# నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యం..

### ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 11:** ఎన్నికల్లో అధికార పక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ప్రలోభాలకు గురిచేసినా మొక్కవోని దీక్షతో వీరోచితంగా పోరాడిన బీఆర్ఎస్ కార్యకర్తలకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ సాగించిన అరాచకాలు, దౌర్జన్యాలు, బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అధికార పక్షం, బీజేపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ప్రలోభాలకు గురిచేసినా, దాడులు చేసినా బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడారు. వారందరికీ అభినందనలు తెలిపారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని నాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని తెలియజేశారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుంది. ప్రజల హక్కుల కోసం, నర్సాపూర్ అభివృద్ధి కోసం మా పోరాటం ఆగదు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మరింత బలంగా ముందుకు సాగుతుందని తెలిపారు.

### ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా 8వ జిల్లా మహాసభను

# విజయవంతం చేయండి



### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11: విద్య రంగంలో వస్తున్న సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ 8వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ జరగబోయే జిల్లా మహాస భల్లో అనేక రకాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కర్తవ్యాలు తీసుకొని ముందుకు కొనసాగే అందుకు, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ దక్షిణమై విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ అనేక దపలవారీగా జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం జరిగిందని, అయినా కూడా ఇప్పటి వరదాకా పూర్తిస్థాయిలో విద్యార్థులకు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ వచ్చిన పరిస్థితి లేదు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి ఖాళీగా ఉన్నటువంటి టీచర్ పోస్టులు అలాగే ఎంఈఓ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని నిరంతరం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ సహాయ కార్యదర్శి అర్జున్ ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి మహోత్సవాలకు డా.ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చేయూత

**పులివెందుల, ఫిబ్రవరి 11(ప్రభాత సూర్య):** మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా పులివెందుల పట్టణంలోని కోతి సమాధి వద్ద ఉన్న శ్రీ శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమానికి డా.ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర శాస్త్రవేత్త డా.ఆర్ఎస్ఎస్ రూ.10,016 విరాళంగా అందజేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు తోడ్పాటు అందిస్తున్న డా.ఆర్ఎస్ఎస్ , సమాజ సేవలో భాగంగా ఈ విరాళాన్ని సమర్పించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం గొప్ప పుణ్యకార్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ హర స్వామి, రవి స్వాములు దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలను డా.ఆర్ఎస్ఎస్ కి వివరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం చేపడుతున్న చర్యలను తెలియజేశారు. అనంతరం డా.ఆర్ఎస్ఎస్ మాట్లాడుతూ, దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలకు ఫౌండేషన్ తరఫున భవిష్యత్తులో కూడా నిరంతర సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజ అభ్యున్నతికి ఆధ్యాత్మిక కేంద్రాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో 77.44శాతం పోలింగ్

### 35వ వార్డులో 86.60 శాతం అధికం, 45వార్డులో 65.73 శాతం అత్యల్పం




**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 11:-** మునిసిపల్ సాధారణ ఎన్నికలు -2026లో భాగంగా మిర్యాలగూడ మున్సిపాలిటీలో బుధవారం జరిగిన పోలింగ్ లో సుమారు 77.44 శాతం ఓట్లు పోలయ్యాయి. మున్సిపాలిటీలో సుమారు 93,020 ఓటర్లు ఉండగా సుమారు 72,036 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరలేదు. వచ్చిన వారు వచ్చినట్టే ఓటు వేసి వెళ్లారు. ఒకటో వార్డులో 76.21శాతం, రెండో వార్డులో 82.64, మూడో వార్డులో 83.27, నాలుగో వార్డులో 85.25, ఐదో వార్డులో 71.21, ఆరో వార్డులో 78.58, ఏడో వార్డులో 85.51, ఎనిమిదో వార్డులో 81.30, తొమ్మిదో వార్డులో 83.68, పదో వార్డులో 87.92 , పదకొండో వార్డులో 87.52, పన్నెండో వార్డులో 78.71, పదమూడో వార్డులో 80.74, పద్నాలుగో వార్డులో 73.35, పదిహేను వార్డులో 75.67, పదహారు వార్డులో 70.85, పదిహేడు వార్డులో 76.57, పద్దెనిమిదో వార్డులో 75.31, పంథొమ్మిది వార్డులో 74.54, ఇరవై వార్డులో 77.41, ఇరవై వార్డులో 83.40, ఇరవైఒకటో వార్డులో 77.41, 22లో 83.40, 23లో 72.49, 24లో 70.55, 25లో 70.53, 26లో 76.10, 27లో 77.85, 28లో 78.89, 29లో 80.56, 30లో 76.39, 31లో 83.39, 32లో 78.18, 33లో 83.39, 34లో 78.18, 35లో 80.50, 36లో 79.38, 37లో 86.60, 38లో 74.45, 39లో 82.81, 40లో 82.09, 41లో 71.34, 42లో 78.21, 43లో 79.83, 44లో 68.21, 45లో 69.53, 46లో 69.67, 47లో 71.76, 48లో 69.80శాతం నమోదైందని మునిసిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల అధికారి జి. శ్రీనివాస్ తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. అమిత్ నారాయణ్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణ, బందోబస్తులో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

# ఖమ్మంలో పోలింగ్ ప్రశాంతం

**ఖమ్మం:** ఖమ్మం ఎదులాపురం మున్సిపాలిటీలోనీ జలగం నగర్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దూరిశెట్టి అనుదిప్, రెవిన్యూ అధికారులు పరిశీలించారు. కలెక్టర్ మ్షు?ట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలతో పర్యవేక్షస్తున్నాం. 11 గంటల వరకు 40 శాతం వరకు నమోదైంది. అత్యధికంగా ఎదులాపురం, కల్లూరు మున్సిపాలిటీలో పోలింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలోనీ ప్రజలు అత్యధికంగా ఓటింగ్ లో పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని విజ్ఞప్తి చేశారు

# 17 రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

### బీఏసీ సమావేశంలో నిర్ణయం

బుధవారం నాడు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశం ముగిసింది. మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని, అవసరమైతే పొడిగించాలని నిర్ణయించారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఈనెల 14న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బడ్జెట్ పై చర్చ జరగనుంది. 18న ఆర్థిక మంత్రి సమాధానం ఇవ్వనున్నారు.

## ఎడిటోరియల్

హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించడంలో భాగంగా మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో కీలక చర్చలు జరిపారు మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో హెూల్ సెల్ ఇండియా హైదరాబాద్ దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ఎల్ అండ్ టికి మెట్రోపై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. రూ. 2,000 కోట్లు వన్-టైం చెల్లింపులను చేపట్టాలని ఎల్ అండ్ టి కంపెనీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. 2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్‌లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ

# ఇక సర్కారీ మెట్రో..

స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2ఏ, 2బి విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టి భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టి భాగస్వామ్యం పంచుకుంటే బాగుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఫేజ్ 1, ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సిఎం అన్నారు. రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ తప్పుకున్నందు వల్ల కంపెనీ ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని ఎల్ అండ్ టి సీఎండీ అన్నారు. 2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ. 2,100 కోట్లు బకాయి ఉందని ఆయన గుర్తు చేశారు. చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ 1 మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశముందని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు

## మున్సిపల్ ఎన్నికల తర్వాత పదవులు...


మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట. ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట. క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు. క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది. ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా..పార్టీలో ముందు నుంచి ఉన్నవారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వంటి వారు పోటీ పడుతున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం భర్తీ చేయాల్సిన కీలక పదవుల్లో మహిళా కమిషన్ ఒకటి. మహిళా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా..కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకంగా వ్యవహరించిన మహిళలకే అవకాశం ఇవ్వాలని హస్తం పార్టీ మహిళా నేతలు కోరుతున్నారు. అయితే ఈ పదవిని ప్రస్తుత జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ముగుస్తుంది. ఆ త్వరాత ఎన్నికల కోడ్ ముగియగానే విజయలక్ష్మికి మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన తమను కాదని వేరే పార్టీలో పదవులు అనుభవించిన వారికి మహిళా కమిషన్ లాంటి కీలక పదవి ఇవ్వడం సరైన పద్ధతి కాదని పార్టీ పెద్దల దగ్గర గోడును వెళ్లబోసుకున్నారట.

# ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి !

**ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు.**

రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు.

బి ఆర్ ఎ స్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వరింగ్




కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు

బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

## గన్నవరంలో వంశీకి కలిసొచ్చేనా

గన్నవరం రాజకీయాలు మళ్లీ గరం గరంగా మారనున్నాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తిరిగి గన్నవరం పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. దాదాపు రెండేళ్ల పాటు గన్నవరం రాజకీయాలకు దూరంగా ఉన్న వల్లభనేని వంశీ తాజాగా ఇప్పుడు తిరిగి తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వల్లభనేని వంశీ తిరిగి యాక్టివ్ కావడంతో అక్కడ వైసీపీ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. గన్నవరం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్ని నెలల పాటు జైల్లో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వల్లభనేని వంశీ రూపు రేఖలు కూడా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మారిపోయాయి. ఇప్పటికీ అదే రకంగా వల్లభనేని వంశీ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. గతంలో యువకుడిగా కనిపిస్తూ, జుట్టుకు రంగు వేసుకుని కనిపించే వల్లభనేని వంశీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తెల్లజుట్టు, బక్కపలచగానే ఉన్నారు. అది కేవలం సెంటిమెంట్ తోనే వంశీ జనంలోకి వెళ్లి సింపతీని పొందాలనుకుంటున్నట్లుంది. అందుకే ఆయన తన రూపు రేఖలను మార్చుకునే ప్రయత్నం చేయడం లేదు. వల్లభనేని వంశీని గతంలో , ఇప్పుడు చూసిన వారికి పాపం.. అనిపించేలా వంశీ ఉండటం ఆయనకు కలసి వచ్చే అంశమని చెబుతున్నారు. జైల్లో 140 రోజుల పాటు ఉన్న వల్లభనేని వంశీ తెల్ల జుట్టుతో పాటు అనేక ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వచ్చే ఎన్నికల వరకూ ఇదే రకంగా మెయిన్ టెయిన్ చేసి తిరిగి గెలుపొందేలా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది. వల్లభనేని వంశీ ఇటీవల వరసగా అనేక వివాహ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ టీడీపీ నేతలను కూడా పలుకరించడం, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడం చర్చనీయాంశమైంది. వివాహ వేడుకలలో మాత్రమే కాకుండా అనేక కార్యక్రమాలకు కూడా ఆయన హాజరవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు. తాను ఎక్కడకూ వెళ్లనని, ఇక్కడే ఉండి రాజకీయాలను కొనసాగిస్తానని చెబుతున్నారు. తనపై పదకొండు కేసులు నమోదయ్యాయని, ఇంతకు మించి ఏం చేస్తారన్న ధీమా వల్లభనేని వంశీలో స్పష్టంగా కనిపిస్తుంది.

## పరకామణి, కల్తీ నెయ్యి, పట్టు శాలువాలు



ఏడుకొండల వాడు, వడ్డీకాసుల వాడు..కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో..నిత్యం ఏదో ఒక ఇష్యూ సంచలనం సృష్టిస్తూనే ఉంది. ఇప్పటికే కల్తీ నెయ్యి, పరకామణి చోరీ ఎపిసోడ్ కొండంత వివాదంగా ఉండగా..ఈ మధ్యే పట్టు శాలువాల స్కామ్ అంటూ దుమారం లేచింది. ఈ ఇష్యూ అలా చల్లారిందో లేదో..ఇప్పుడు ఇంకో వివాదం వెలుగులోకి వచ్చింది. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనులపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గోవిందరాజస్వామి ఆలయంలో 50 కిలోల బంగారం మాయం చేశారన్న ప్రచారం సెన్సేషనల్ అవుతోంది. విమాన గోపురం బంగారం తాపడం పనులకు గత ప్రభుత్వం 100 కిలోల బంగారం కేటాయించగా..అందులో 50 కేజీల గోల్డ్‌ను మాయం చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. 9 లేయర్లతో బంగారం తాపడం వేయాల్సి ఉండగా 2 లేయర్లే వేశారన్న టాక్ వినిపిస్తోంది. బంగారం తాపడం పనులు అసలు కాంట్రాక్టర్ కాకుండా సబ్ కాంట్రాక్టర్ నిర్వహించారన్న చర్చ జరుగుతోంది. ఆలయ గోపురంపై అప్పట్లో 30పైగా విగ్రహాలు ధ్వంసం చేసి బంగారం తాపడం పనులు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అవకతవకలపై చాలా సీక్రెట్‌గా విజిలెన్స్ విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. లేటెస్ట్ వ్యవహారంపై మరోసారి తిరుమల శ్రీవారి సెంట్రిక్‌గా తీవ్ర దుమారం నడుస్తోంది. గోవిందరాజస్వామి ఆలయ గోపుర తాపడం కోసం కేటాయించిన బంగారంలో గోల్‌మాల్ జరిగిందన్న ప్రచారం పొలిటికల్ కాంట్రవర్సీ అవుతోంది. ఇప్పటికే కల్తీ నెయ్యి ఎపిసోడ్ నేషనల్ టాపిక్ అయింది. దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసి..హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసింది. ఆ తర్వాత పాత ఇష్యూ పరకామణి చోరీ కేసు కలకలం సృష్టించింది. ఫిర్యాదుదారుడు, సాక్షిగా ఉన్న ఆఫీసర్ అనుమానాస్పద మృతి చెందడంతో కూటమి వర్సెస్ వైసీపీ డైలాగ్ వార్‌కు దారితీసింది. ఇక శ్రీవారి పట్టువస్త్రాల స్కామ్ కూడా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు గోవిందరాజస్వామి ఆలయ తాపడం వ్యవహారంతో మరోసారి తిరుమల చుట్టే చర్చ జరుగుతోంది. ఏడాది కాలంలోనే నాలుగు అంశాలు శ్రీవారి భక్తుల మనసును గాయపరిచాయి. కల్తీ నెయ్యి, పరకామణి కేసులో వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ ఈవోలు అలిగేషన్స్ ఫేస్ చేస్తున్నారు. పట్టు శాలువాల వ్యవహారంలో విజిలెన్స్ దర్యాప్తు ఉత్కంఠ రేపుతోంది. గోవిందరాజ స్వామి ఆలయ గోపురం తాపడం తయారీలో..50 కిలోల బంగారం చోరీ అయినట్లు ప్రచారం జరుగుతుండటం సంచలనం సృష్టిస్తోంది.



# 14న పెద్ది సెకండ్ సింగిల్ విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' పై ప్రేక్షకుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' మ్యూజిక్ లవర్స్‌ను విపరీతంగా ఆకట్టుకుని ఆడియో ప్లాట్‌ఫామ్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు అందరి దృష్టి సినిమా నుంచి రాబోతున్న సెకండ్ సింగిల్ పై పడింది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరింత ప్రత్యేక ఆకర్షణగా మారింది. తాజా సమాచారం ప్రకారం, రెండో పాట ఒక పవర్‌ఫుల్ ఇంట్రడక్షన్ సాంగ్ గా ఉండనుందని తెలుస్తోంది. రామ్ చరణ్ పాత్రను గ్రాండ్‌గా ఎలివేట్ చేసే ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అదిరిపోయే స్టెప్పులు డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సాంగ్‌లో చరణ్ మాస్ ఎనర్జీ, స్టైల్ అభిమానులను అలరిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా స్వయంగా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఈ పాట గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సాంగ్ ఖచ్చితంగా ఒక బ్లాస్ట్ లా ఉంటుంది' అంటూ అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. వాస్తవానికి ఈ పాటను డిసెంబర్ చివర్లో విడుదల చేయాలనుకున్నప్పటికీ, పలు కారణాల వల్ల వాయిదా పడింది. ప్రస్తుతం ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. అధికారిక ప్రకటన ఈ వారంలో వెలువడే అవకాశముందని సినీ వర్గాలు సూచిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అదేవిధంగా కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో కూడిన స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం భావోద్వేగాలు, యాక్షన్, సంగీతం మేళవింపుతో ఉండబోతోందని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 30 న ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సాంగ్‌తోనే సినిమాపై భారీ హైప్ ఏర్పడగా, రాబోయే సెకండ్ సింగిల్ ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# అమ్మ సురేఖావాణికి మళ్లీ పెళ్లి చేయాలనుకుంటున్నా

## అమరావతికి ఆహ్వానం మూవీలో సుప్రీత ఎంట్రీ



టాలీవుడ్ సీనియర్ నటి సురేఖా వాణి తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా 'బొమ్మరిల్లు' సినిమాతో ఆమెకు మంచి పేరు వచ్చింది. కొంతకాలంగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన సురేఖా వాణి ఇప్పుడు తెరపై తక్కువగా కనిపిస్తున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఆమె కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతూ 'అమరావతికి ఆహ్వానం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 13న విడుదల కానుండగా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సుప్రీత తన తల్లి గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంటర్వ్యూలో సుప్రీత మాట్లాడుతూ తన తల్లి సురేఖా వాణికి మళ్లీ పెళ్లి చేయాలనే ఆలోచన తనకు ఉందని వెల్లడించింది. 'రీసెంట్‌గా ఈ విషయం అమ్మతో చెప్పాను. కానీ ఆమె మాత్రం నాన్న జ్ఞాపకాలతోనే జీవించాలనుకుంటోంది. ఆ ప్లేస్‌లోకి వేరే ఎవరినీ రానివ్వకూడదని భావిస్తోంది. అదే సమాధానం నాకు చెప్పిందని సుప్రీత తెలిపింది. అయితే తాను పెళ్లి చేసుకునేలోపు అయినా అమ్మకు మంచి జీవిత భాగస్వామి దొరికితే బాగుంటుందని కోరుకుంటున్నానని చెప్పింది. సురేఖా వాణి కెరీర్ గురించి కూడా సుప్రీత మాట్లాడింది. ఒకప్పుడు తన తల్లి ఎంతో బిజీ ఆర్టిస్ట్ అని, ఇప్పుడు మాత్రం అవకాశాలు తగ్గిపోయాయని పేర్కొంది. మేకప్ వేసుకుని ఏడాదిన్నర దాటిపోయింది. సినిమాల్లో నటించాలని అమ్మకు ఇంకా ఆసక్తి ఉంది. కానీ అవకాశాలు రావడం లేదు అని ఫీల్ అవుతోంది. కనీసం ఒక మంచి పాత్ర వచ్చినా చేయాలని ఉందని చెబుతోంది అని తెలిపింది. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇక సుప్రీత హీరోయిన్‌గా పరిచయం అవుతున్న 'అమరావతికి ఆహ్వానం' చిత్రం హారర్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కింది. ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, శివకంఠనేని కీలక పాత్రల్లో నటించారు. జీవీకే దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేఎస్ శంకర్రావు, ఆర్ వెంకటేశ్వరరావు నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో మిస్టరీ, క్షుద్రపూజలు, మూఢనమ్మకాల అంశాలతో కథ నడుస్తున్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది.

# అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

## ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది.

# మృణాళ్ చుట్టూ పెళ్లి రూమర్లు

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది.





# ఎ పుష్ప 2 తర్వాత బన్నీ నెక్ట్స్ స్టెప్.. జోడీగా ప్రభాస్ హీరోయిన్..!

'పుష్ప 2'తో దేశవ్యాప్తంగా అల్లు అర్జున్ స్టార్‌డమ్ ఏ స్థాయికి చేరిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ ఇమేజ్‌ను పాన్-ఇండియా రేంజ్‌లో మరింత స్ట్రాంగ్‌గా ఎస్టాబ్లిష్ చేసిన ఈ సినిమా తర్వాత బన్నీ చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్-ఇండియా సినిమాలో నటిస్తున్నాడు. హై ఎనర్జీ యాక్షన్, గట్టి ఎమోషన్, కమర్షియల్ టచ్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా బన్నీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అట్లీ ప్రాజెక్ట్ పూర్తయ్యాక అల్లు అర్జున్ పూర్తిగా డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నాడట. అదే క్రమంలో ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన అల్లు అర్జున్ -- లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'ఖైదీ', 'విక్రమ్', 'లియో', 'కూలీ' వంటి సినిమాలతో ఇంటెన్స్ నరేషన్, స్టైలిష్ యాక్షన్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్‌తో బన్నీ సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ సినిమా పాన్-ఇండియా స్థాయిలో రూపొందనుండగా, యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డెప్త్ కూడా బలంగా ఉండనుందని సమాచారం. లోకేష్ మార్క్ రియలిస్టిక్ టోన్‌కు అల్లు అర్జున్ ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ జతకలిస్తే ఓ ఫ్రెష్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ వస్తుందని అభిమానులు భావిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్‌లు ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎంపికపై తాజాగా ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్‌ని ఫిమేల్ లీడ్‌గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ప్రభాస్‌తో 'సాహో'లో నటించడం ద్వారా తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రద్ధా, ఇటీవల 'స్త్రీ 2' సినిమాతో తన నటనకు విమర్శకుల ప్రశంసలు, అవార్డులు కూడా అందుకుంది. ఆ సినిమా తర్వాత ఆమె చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై నార్త్‌తో పాటు సౌత్‌లోనూ ఆసక్తి పెరిగింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.